క్లుప్తంగా

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం



అయిజ: నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందు కు విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని ఏడీఈ నీలి గోవిందు అన్నారు. శనివారం పట్టణంలో ని దేవనగర్ కాలనీలో ‘ప్రజాబాట’ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలు, మండలాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ప్రతినెలా విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



ధరూరు: మండల పరిధిలోని జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు రెండవ జత యూనిఫాం పంపిణీ చేశారు. హెచ్ఎం రేవతి, ఐకేపీ ఏపీఎం నరహరి యూ నిఫాం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కు దీటుగా విద్యాబోధన ఉందన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ నవీన్‌కుమార్, రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు తాగునీటి వసతి ఏర్పాటు



గట్టు: స్నేహితుడి జ్ఞాపకార్థం అతడి మిత్రులు సొంత ఖర్చుతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తాగునీటి వసతి కల్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కొంత కాలంగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఐద్వా జిల్లా నాయకులు నర్మద కళాశాలను సందర్శించిన క్రమంలో తాగునీటి సమస్యను గుర్తించి గద్వాల రవీంద్ర ఉన్నత పాఠశాల 1988–89 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల దృష్టికి తీసుకెళ్లగా వారు తమ మిత్రుడు, మృతి చెందిన టీచర్ వీరేశఖర్ జ్ఞాపకార్థం తాగునీటి వసతి కల్పించేందుకు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నుంచి కాలేజీకి పైపులైన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

‘ఉపాధి’లో అక్రమాలపై ప్రజావేదిక

ఇటిక్యాల: ఉమ్మడి మండలంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.7,32, 91,731 పనులు జరిగినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉన్నతాధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజావేదికలో ఉమ్మడి మండలంలోని 29 జీపీలకు గాను పనుల్లో రూ.2, 86,000 జరిమానా విధించినట్లు శనివారం ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయిలో సీసీరోడ్లు, కల్లాల నిర్మాణం, డంపింగ్ యార్డుల ఏర్పాటు, నర్సరీల నిర్వహణతో పాటు వ్యవసాయ సంబంధిత అభివృద్ధి పనులను చేపట్టడం వంటి పనుల్లో సామాజిక తనిఖీ బృందం సభ్యులు అక్రమాలను గుర్తించినట్లు తెలిపారు. అదే విధంగా 5 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, 8 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు మెమోలు వచ్చినట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ: నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చేపట్టిన మరమ్మతులో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ నీలి గోవిందు శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు. అయిజ మండలం ఉప్పల సబ్‌స్టేషన్ పరిధిలోని ఉప్పల, ఉప్పల క్యాంపు, వెంకటాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని కిస్తాపురం, న్యూకుర్వపల్లి, యాపదిన్నె, గుడుదొడ్డి, రాజోళి మండలంలోని పచ్చర్ల, మాన్‌దొడ్డి, నరసూరు, చిన్నధన్వాడ, పెద్దధన్వాడ, వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



ధరూరులో బంద్‌లో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు



మానవపాడులో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు కుర్వ వెంకటేశ్వర్లు



అలంపూర్ చౌరస్తాలో నిలిచిన వాహనాలు

రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే..



శాంతినగర్‌లో రహదారిపై ధర్నా చేస్తున్న అఖిలపక్షం, ప్రజాసంఘాల నాయకులు



లింగన్‌వాయి గ్రామంలో బంద్‌లో పాల్గొన్న నాయకులు



అయిజలో నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు



అలంపూర్ చౌరస్తాలో రాజకీయ పార్టీ నాయకుల ర్యాలీ

- పాల్గొన్న అధికార, ప్రతిపక్ష, అఖిలపక్ష నాయకులు
- దుకాణాలు, కార్యాలయాల మూసివేత

సాక్షి నెట్‌వర్క్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన బీసీ బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు సీపీఎం, సీపీఐ, బీసీ ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు బంద్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. బీసీలకు ఖచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతూ నినాదాల చేశారు. ఈ సందర్భంగా కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను, దుకాణాలను మూసివేయించారు. ఎర్రవల్లి మండల కేంద్రంలోని కూడలిలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఏఐసీ సీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆయా పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు మద్దతు ప్రకటించారు.

- అలంపూర్ పట్టణంలో సీపీఎం, సీపీఐ, బీసీ ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీ బంద్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, దుకాణాలను మూసివేయించారు. బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదం లేకుండా కపటనాటకం ఆడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రేపల్లె దేవదాసు, జీకే ఈదన్న, నరసింహులు, వెంకటస్వామి, సీపీఐ నాయకులు పెద్దబాబు, బీసీ సంఘం నాయకులు గొంగళ్ల ఈశ్వర్ మాజీ జెడ్పీటీసీ మద్దిలేటి
- గట్టులో బీసీ బంద్‌కు అన్ని పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహబూబ్‌పాష, గౌస్, బీఆర్ఎస్ నాయకులు రామునాయుడు, కోశాయిభాస్కర్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బల్గెర ఏసన్న, వీవీ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.
- మానవపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను అఖిలపక్షం నాయకులు బంద్ చేయించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భరత్‌రెడ్డి, యువజన అధ్యక్షుడు శేఖర్, మధు, నాగరాజు, శ్రీను, రాముడు పాల్గొన్నారు.
- అయిజ మండల కేంద్రంలో వివిధ పార్టీల, సంఘాల నాయకులు రోడ్లపై ర్యాలీ నిర్వహించి బైటాయించి నినాదాలు చేశారు.
- శాంతినగర్‌లో అఖిల పక్షం, ప్రజాసంఘాల నాయకులు బంద్ చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి బందోబస్త్ నిర్వహించారు.
- ఉండవెల్లి మండల కేంద్రంలో అన్ని రాజకీయ, సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి కార్యాలయాలు, దుకాణాలు బంద్ చేయించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు మద్దిలేటి, సీఐటీయూ నాయకుడు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏలీషా, రాజు, కాంగ్రెస్ నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.
- మల్దకల్ మండలంలో బీసీ బంద్ విజయవంతమైంది. దుకాణాలతో పాటు విద్యా సంస్థలను స్వచ్ఛందంగా బంద్ పాటించి తమ మద్దతు తెలిపారు.
- ధరూరులో అఖిల పక్ష నాయకులు సీతారాములు, సత్యన్న, శ్రీనివాస్ మహారాజ్, పటేల్ శ్రీనివాసులు, కుర్వ రవి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.
- అలంపూర్ మండల పరిధిలోని లింగన్‌వాయిలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఈదన్న, శ్రీనివాసరెడ్డి, రవికుమార్‌గౌడ్, బ్రహ్మేశ్వర్‌రెడ్డి, భూషన్న పాల్గొన్నారు.
- ఇటిక్యాల మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్, ప్రభుత్వ పాఠశాలలు, తహసీల్దార్ కార్యాలయాలను నాయకులు బంద్ చేయించారు. కార్యక్రమంలో రాజు, దేవన్న, తులసి తదితరులు పాల్గొన్నారు.



గట్టులో బీసీ బంద్‌లో వివిధ పార్టీల నాయకులు



అయిజలో రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు



ఉండవెల్లిలో ఎంపీడీఓ కార్యాలయాన్ని బంద్ చేయిస్తున్న నాయకులు



ఇటిక్యాలలో..

పశువులకు టీకాలు తప్పనిసరి

అలంపూర్ రూరల్: పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. అలంపూర్ మండల పరిధిలోని లింగన్‌వాయి, క్యాతూర్ గ్రామాల్లో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి వచ్చిన పశువుల నోటిలో, గిట్టెల మధ్య పుండ్లు ఏర్పడటం, చొంగ కారటం, మేత తినకపోవటం, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుచేసి చికిత్స అందించాలన్నారు. ప్రతిరోజు నోటిని, గిట్టలని పొటాషీయం పర్మాంగనేట్ లోషన్‌తో కడగాలన్నారు. డాక్టర్ శంకరయ్య మాట్లాడుతూ.. పశు పెంపకం దారులు జీవాలకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని సూచించారు.



పశువును పరిశీలిస్తున్న వైద్యాధికారి

మొత్తం 773 పశువులకు నివారణ టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటనారయణ, వెటర్నరి అసిస్టెంట్ ప్రగతి, ఓఎస్ ప్రకాష్, గోపాలమిత్రలు ఠాగుర్ నాయుడు, సాములు తదితరులు పాల్గొన్నారు.

కోతులకట్ట స్థలాన్ని కాపాడండి

రాజోళి: మండల కేంద్రంలో కోతుల దహన సంస్కారాల కోసం ఏర్పాటు చేసిన కోతుల కట్ట స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు శనివారం తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 581లో అయిదు గుంటల స్థలాన్ని రాజుల కాలం నుంచే కోతుల దహన సంస్కారాల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్షణమే ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, శశికుమార్, గోవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, అడివిస్వామి, వినోద్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

అయిజ: సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ సైదులు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సీపీఆర్‌పై మున్సిపల్ సిబ్బందికి పీహెచ్‌సీ మెడికల్ అధికారి శ్వేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్పృహతప్పి పడిపోతే వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించాలని, అంబులెన్స్ వచ్చేలోపు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని వెల్లకిలా పడుకోబెట్టి ఛాతిమధ్య భాగంలో రెండు అరచేతులు ఒకదానికొకటి జోడించి వేగంగా సాధ్యమైనంత ఒత్తిడితో నొక్కాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్షావలిఆచారి, మేనేజర్ అశోక్‌కుమార్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, ఏఎన్ఎం మేరి, హెల్త్ కౌన్సిలర్ రామాంజనేయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధులకు సమయానికి హాజరవ్వాలి

ధరూరు: ఉపాధ్యాయులు, సిబ్బంది విధులకు సమయానికి హాజరవ్వాలని స్కూల్ కాంప్లెక్స్ జీహెచ్ఎం ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సోంపురం, పారుచర్ల గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించారు. పాఠశాల పరిసరాలు పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. బడిమానేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. ఎస్ఏ–1 పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి కూలీలను తరలించొద్దు

ధరూరు: వాహనదారులు కూలీలు, ప్రజలను పరిమితికి మించి తరలించొద్దని ఎస్ఐ శ్రీహరి హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని చింతరేవుల వద్ద జూరాల డ్యాం మీదుగా, ఆయా గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు కూలీ పనులకు వెళ్తున్న వారిని ఆపి అవగాహన కల్పించారు. గూడ్స్ వాహనాల్లో ప్రజలను ఎక్కించుకోవద్దన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానా విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భూ ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మల్దకల్: మండల కేంద్రానికి చెందిన రమేష్ తన భూమి ఆక్రమణ పాల్పడ్డాడని దళిత నాగన్న శనివారం కలెక్టర్ సంతోష్‌కు భీంఆర్మీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో దళితుల భూములను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. మండల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. కార్యక్రమంలో మాచర్ల ప్రకాష్, పుట్టప్రసాద్, సురేష్, విజయ్, వీరేష్, రమేష్, రాముడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్షయను మందులతో నయం చేసుకోవచ్చు

గట్టు: టీబీ(క్షయ)వ్యాధిని క్రమం తప్పక మందుల వాడకంతోపాటు సరైన పౌష్టకాహారం తీసుకోవడం ద్వారా నయం చేసుకోవచ్చని టీబీ జిల్లా ప్రోగ్రాం అధికారి సాదిక్ అననారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భవిష్యత్ భారత్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాదిక్ మాట్లాడుతూ.. టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2025 నాటికి దేశంలో టీబీ రోగులు లేని దేశంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రుల్లో పౌష్టికాహార కిట్లు అందుబాటులో ఉంటాయననారు. టీబీ రోగులుగా నమోదైన వారు 6 మాసాలు ఈ కిట్లను పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రమేష్, సూర్యప్రకాష్, ల్యాబ్ టెక్నీషయన్ నరహరిగౌడ్, టీబీ ప్రోగ్రాం అధికారి సోమశేఖర్, సూపర్‌వైజర్, పుష్పలత, ఏఎన్ఎం శకుంతల తదితరులు పాల్గొన్నారు.



టీబీవ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- ముస్తాబైన పాగుంట వేంకటేశ్వరస్వామి ఆలయం
- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం
- జాతర ప్రాంగణంలో వెలసిన దుకాణాలు

కేటీదొడ్డి: కోరిన కోర్కెలు తీరుస్తూ.. భక్తులు కొంగు బంగారంగా వెలుగొందుతున్న వెంకటాపురం పాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. ఆదివారం స్వామివారి కల్యాణోత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ఉత్సవాలకు ఏర్పాటు పూర్తి చేసినట్లు పేర్కొంటున్నారు. జాతర ప్రాంగణంలో రంగుల రాట్నాలు, జాయింట్ వీల్స్, వివిధ దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రోడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, వసతి సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాటు పూర్తి చేశారు.

కార్యక్రమాలు ఇలా

ఈ నెల 19 నుంచి 23 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఆదివారం ప్రత్యేక పూజా కార్య క్రమాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 21న మంగళవారం పూజ కార్యక్రమం 10 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం, అదే రోజు సాయంత్రం 7 గంటలకు ప్రభోత్సవం, 22న బుధవారం సాయంత్రం 6 గంటలకు రథోత్సవం, 23 గురువారం సాయంత్రం 6 గంటలకు పల్లకీసేవా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రథోత్సవానికి భక్తులు అధి క సంఖ్యలో రానున్న నేపథ్యంలో జాతర ఏర్పాట్లను ఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు.



వేంకటేశ్వరస్వామి ఆలయం



జాతరలో ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, జాయింట్‌వీల్



ప్రత్యేక బస్సులు

వేంకటేశ్వరస్వామి జాతరకు గద్వా ల ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేయనున్నారు. జిల్లా కేంద్రం నుంచి దాదాపు 30 కిలో మీటర్ల దూరంలో ఆలయం ఉంది. గద్వాల నుంచి రాయచూర్ మార్గంలోని కొండాపురం స్టేజీ కొండాపురం గ్రామం మీదుగా వెంకటాపురం చేరుకోవచ్చు.